నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దంతాలపల్లి, ఆగస్టు 24: విద్యుత్ స్తంభాల మరమ్మతుల నేపథ్యంలో మండల కేంద్రంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రవీణ్ శనివారం తెలిపారు. దంతాలపల్లి టౌన్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

పెద్దవంగర, ఆగస్టు 24: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వడ్డేకొత్తపల్లిలో శనివారం జరిగింది. ఏఎస్సై విజయ్‌రాజ్ కథనం ప్రకారం.. దంతాలపల్లి వెంకన్న(57) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

గురువుకు ఆర్థిక సాయం

ఇనుగుర్తి, ఆగస్టు 24: మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ కోచ్ సట్ల భిక్షపతి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యఖర్చుల కోసం ఆయన శిష్యులు రూ.3వేలు శనివారం ఆర్థిక సాయం అందించారు. ఓరుగంటి మురళి, గాడుదుల వీరన్న, మధు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యామ్మండికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో హామీన స్త్రీరాస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి ఎరుకలి శోభ, భర్త: యాదగిరి గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు పెడ్డాలు స్త్రీరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లియములు, తనఖా లు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) దినములలో ఈ క్రింద చూపిన చిరునామకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్-రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ మహబూబాబాద్, మండల పరిషత్ పెద్దవంగర, గ్రామ పంచాయతీ బోర్డు గంట్లకుంట, గంట్లకుంట గ్రామ శివారులోగల ఇల్లు ఇ.నెం. 8-13/1 గల దాని విస్తీర్ణము: 320.00 చ.గ.లు సరియగు 267.56 చ.మీ.ల ఖాళీస్థలములో కట్టబడి విస్తీర్ణం: 100.00 చ.అ.లు ఆర్.సి.సి.తో నిర్మింపబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. ఉత్తరం: పాలకుర్తి ఎల్లయ్య గారి ఇల్లు, దక్షిణం: 15 అడుగుల రోడ్డు, తూర్పు: మునిగాల సుధాకర్ గారి ఇల్లు, పడమర: సకినాల వెంకన్న గారి ఖాళీస్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

బాధితుల వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో మురళీధర్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

డీఎంహెచ్‌వో మురళీధర్

కేసముద్రం, ఆగస్టు 24: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో మురళీధర్ అన్నారు. మండలంలోని పెనుగొండకు చెందిన ఆడెపు కల్యాణ్-సలీమా కొన్నేళ్ల నుంచి ఖమ్మంలో నివాసముంటున్నారు. ఇటీవల వారి కుమార్తె ఆద్యశ్రీ డెంగీతో మృతి చెందగా, అంత్యక్రియలను స్వ గ్రామంలో నిర్వహించారు. ఈ మేరకు డీఎంహెచ్‌వో, వైద్య బృందం శనివారం పెనుగొండకు వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో ఫాగింగ్ నిర్వహించి, ఇంటింటా జ్వరం సర్వే చేయించి మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. డ్రైనేజీని తొలగించాలని కార్యదర్శిని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. వైద్యులు సుదీర్‌రెడ్డి, నంబి కిశోర్, సిబ్బంది సాజిద్, రామకృష్ణ, శ్రీనివాస్, జనార్దనచారి ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి

గురుకుల పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న జడ్జిలు సురేశ్, సరిత

మరిపెడ, ఆగస్టు 24: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మహబూబాబాద్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పీ సురేశ్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ (బాలుర) పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు, పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలికల)స్కూల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. బాలికలపై దురుసుగా ప్రవర్తించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. తొర్రూరు సివిల్ జూనియర్ జడ్జి మట్ట సరిత, ఎస్సై సంతోష్, కాళాశాల అధ్యాపకులు ఉన్నారు.

'కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి'

కేసముద్రం, ఆగస్టు 24: తమ వేతనాలను సొంతానికి వాడుకున్న కేసముద్రం విలేజీ జీపీ కార్యదర్శి మధునాయుడుపై చర్యలు తీసుకోవాలని శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు ధర్నా చేసి మాట్లాడారు. గత నవంబర్‌కు సంబంధించి జీపీ సిబ్బంది వేతనాలు రూ.2.17లక్షలను ఇవ్వకుండా సొంతానికి వాడుకున్నాడని ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకొని, వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

డెంగీతో విద్యార్థి మృతి

ప్రేమ్‌కుమార్(ఫైల్)

తొర్రూరు, ఆగస్టు 24 : డెంగీతో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తొర్రూరు పట్టణం బీరప్పనగర్‌కు చెందిన రమేశ్, లక్ష్మీకాంత దంపతుల కొడుకు బేతమల్ల ప్రేమ్‌కుమార్(23) వరంగల్ జిల్లా బొల్లికుంట వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇటీవల వ్యక్తిగత పని కోసం హైదరాబాద్‌కు వెళ్లిన ఆయనకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఇంటికి పిలిపించి తొర్రూరులోని ఓ ప్రైవేట్ దవాఖానలో శుక్రవారం చికిత్స చేయించి అదే రోజు ఇంటికి తీసుకొచ్చారు. శనివారం ఉదయం జ్వరం తీవ్రం కావడం, వాంతులు, పిట్స్ రావడంతో పట్టణంలోని మరో ప్రైవేట్ దవాఖానకు తరలించారు. రక్తకణాలు పూర్తిగా తగ్గాయని, పెద్ద దవాఖానకు తీసుకువెళ్లాలని వైద్యులు సూచించడంతో ఖమ్మంలోని మరో ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో విద్యార్థి మృతి చెందాడు. చేతికొచ్చిన కొడుకు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ పరామర్శించారు. నాలుగేళ్ల చిన్నారి అద్వైత డెంగీతో మృతి చెందిన ఘటన మరువకముందే పట్టణంలో మరో విద్యార్థి మృతి చెందడం గమనార్హం.

బాధ్యతాయుతంగా పనిచేయాలి : ఏసీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 24: జిల్లాలోని వైద్యులు బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రైవేట్ దవాఖాన వైద్యులతో కలిసి సీజనల్ వ్యాధులపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కడ అధికంగా వస్తున్నాయి, డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల ప్రభావాన్ని తెలుకొని వెంటనే చికిత్స చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఆశ, ఏఎన్ఎంలు కలిసి హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు పీహెచ్‌సీల వారీగా రిపోర్టులను సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు.డీఎంహెచ్‌వో మురళీధర్, పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు.

కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఇనుగుర్తి, ఆగస్టు 24: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జీ జయశ్రీ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఫస్టియర్ సీఈసీలో 10సీట్లు, హెచ్‌ఈసీలో 7 సీట్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థులు 27న ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇనుగుర్తిలోని సాంఘిక బాలికల గురుకులంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'కూరగాయల పందిరి' సాగుకు రాయితీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 24: వానకాలం సీజన్‌లో టమాట, వంగ, బెండ, బీర, సోర, కాకర, దోస, ఆకుకూరలు మునగ, కరివేపాకు, పుదీన వంటి కూరగాయల పంటలు, పందిళ్లకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ అధికారి మరియన్న ఒక ప్రకటనలో తెలిపారు. సాగు నీరు, మంచి భూమి వసతులు ఉన్న వారికి నర్సరీలో పెంచిన ఎకరాకు 8 వేల మొక్కలు అందిస్తుందన్నారు. అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని, వివరాల కోసం జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, భద్రీనారాయణ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 24: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మరళీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకా రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి భర్త భద్రీనారాయణ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు అందజేసి మాట్లాడారు. నిరు పేద విద్యార్థులకు సాయం చేయాలనే గొప్ప ఆలోచనతో రూ.65వేల విలువైన సైకిళ్లను అందించడం విద్యార్థుల అదృష్టమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మానుకోట మండలంలోని 15 మంది, గూడూరులో 9 మందికి, కేసముద్రంలో 13 మంది, నెల్లికుదురు మండలంలో 14 మందికి చెక్కులు అందజేసి మాట్లాడారు. సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రుణమాఫీ విషయంలో అధైర్యపడొద్దు

రుణమాఫీ విషయంలో రైతులు అధైర్యపడొద్దని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో మండలాల వారీగా రూ.2లక్షలు రుణమాఫీ అయిన రైతుల వివరాలు అడిగి తెలుకున్నారు. కొందరు రైతుల ఆధార్, రేషన్ కార్డుల్లో తప్పులు ఉండడం వల్ల రుణమాఫీ కాలేదని, వారి నుంచి సరైన పత్రాలు తీసుకొని బ్యాంకుల్లో సరి చేయించాలన్నారు. అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ జరిగేవిధంగా వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డీఏవో విజయనిర్మల, ఏడీఏ శోభన్, ఏవోలు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఫిర్యాదుల స్వీకరణ

డోర్నకల్, ఆగస్టు 24: మండలంలోని అమ్మపాలెం, వెన్నారం, మన్నెగూడెం, చిల్కోడు, గొల్లచర్ల రైతు వేదికల్లో రుణమాఫీపై రైతుల నుంచి శనివారం ఫిర్యాదులు స్వీకరించారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు పత్రానికి జతచేసి రైతు వేదికల్లో ఏఈవోలకు అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేయాలన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొత్తగూడ, ఆగస్టు 24: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం అర్ధరాత్రి పట్టుకున్నట్లు ఎస్సై కుశకుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు పొగుళ్లపల్లికి చేరుకొని బోలోరా వాహనంలో 25 క్వింటాళ్ల బియ్యంతో సరఫరాకు సిద్ధంగా ఉన్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామన్నారు. రవాణా చేస్తున్న రాగి ఉపేంద్రచారిపై కేసు నమోదు చేశామన్నారు.

మా కుటుంబానికి న్యాయం చేయాలి

మృతదేహం తీసుకెళ్లకుండా నిరసన

మందు డబ్బాతో నిరసన తెలుపుతున్న స్వప్న

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 24: మండలంలోని శనిగపురంలో శుక్రవారం మారు కొడుకు (మంద రవి) మృతి చెందగా, చూడడానికి వచ్చిన మారుతల్లి (జ్యోతి) గుండెపోటుతో మృతి చెందింది. శనివారం ఉదయం రవి భార్య స్వప్న, వారి కుటుంబ సభ్యులు కలిసి జ్యోతి మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి భార్య స్వప్న మాట్లాడుతూ.. తన భర్త కుటుంబానికి డబ్బులు, ఆస్తి రాకుండా మొత్తం మారుతల్లి మృతురాలి (జ్యోతి) చేసిందన్నారు. శనిగపురంలో 20 గుంటల వ్యవసాయ భూమి, ఇంటిపైన సైతం రూ.20 లక్షల రుణం తీసుకుందన్నారు. తన బిడ్డ పెండ్లి చేయడానికి బంగారం, రూ.10 లక్షల కట్నం ఇచ్చిందని, ఇప్పుడు తన భర్త చనిపోయాడని, ఇక్కడ ఆస్తిపాస్తులు సైతం ఏమీ లేవని, మొత్తం మృతురాలు (జ్యోతి) ఆమె బిడ్డకు చెందిందన్నారు. తనకు ఏమి చెందలేదని, నాలుగేళ్ల కుమారుడికి న్యాయం చేసే వరకు కదలనివ్వనని మందు డబ్బాతో నిరసన తెలిపింది. దీంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, రూరల్ పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో ఇంటి స్థలం, 20 గుంటల భూమిని రాసి ఇచ్చేవిధంగా ఒప్పందం చేసినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME

★ I, **MOHAMMED MUJAHID ALI** (New Name) previously called **MOHAMMED MUJAHED ALI** (Old Name) H.No. 4-8-52, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist-506001. T.S, and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★ I, **ABDUL GAFOOR** (Old Name) S/o **MUNNU MIYA** R/o H.No. 9-3-54, Charbowli, Warangal, Warangal Dist.-506002, T.S, Have Changed my name as **MUNNU MIYA ABDUL GAFOOR** (New Name) and solemnly declare.
NTW-000

PLOTS FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-000

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నల్లబెల్లం, పటిక పట్టివేత

డోర్నకల్, ఆగస్టు 24: ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం, పటికను అక్రమంగా తరలిస్తుండగా డోర్నకల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఏఎస్సై మజీద్ కథనం ప్రకారం.. డోర్నకల్ ఎస్సీ బీసీ కాలనీ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా ఉన్న టాటా ఏసీ వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 15 క్వింటాళ్ల నల్లబెల్లం (30 బస్తాలు), క్వింటా పటిక (2 బస్తాలు) గుర్తించి పోలీసు స్టేషన్‌కు తరలించారు. వాహన డ్రైవర్ ఎం వీరస్వామిని విచారించగా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఎన్‌టీఆర్ జిల్లా నుంచి సీరోలు మండలం మోదుగుగడ్డ తండాకు చెందిన గుగులోత్ నరేశ్‌కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం

డోర్నకల్: గుర్రాలకుంట తండాలో గుడుంబాను డోర్నకల్ పోలీసులు శనివారం పట్టుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ తెలిపారు. తండాకు చెందిన ఎన్ గోపయ్య వద్ద 7లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశామని, గోపయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తహసీలార్ విజయకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీఎంసీ స్థల పరిరక్షణకు ఐక్యపోరాటం

బయ్యారం, ఆగస్టు 24: గ్రామానికి చెందిన సీఎంసీ(చౌదరి వైనింగ్ కంపెనీ) స్థల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. సీఎంసీ స్థలంలో చేపట్టిన అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని వారు శనివారం తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రజాపంథా కార్యాలయంలో విలేకరుల సమావేవంలో మాట్లాడారు. గ్రామానికి చెందిన స్థలంలో కొందరు స్వార్థపరులు పంచాయతీ, రెవెన్యూ, ఆర్ అండ్‌బీ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నారని తెలిపారు. నేడు కొందరు అక్రమార్కులు గ్రామ (సీఎంసీ) స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారని విమర్శించారు. సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు మూల మధుకర్ రెడ్డి, గౌని ఐలయ్య, మండా రాజన్న, కంబాల ముసలయ్య, ఎం జగ్గన్న, ఏ ఐలయ్య, రామచంద్రుల మురళి, బీ కళింగరెడ్డి, నామ బాబురావు, సూర్యం, శ్రీనివాసరెడ్డి, వెంకటపతి, భిక్షం పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య, భోజనం అందించాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ రాము, ఎంపీడీవో అప్పారావు

గంగారం, ఆగస్టు 24: సర్కార్ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ రాము, ఎంపీడీవో అప్పారావు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కస్తూర్బా, మడగూడలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, డైనింగ్ హాల్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. ప్రతి రోజూ గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కస్తూర్బాలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం గురించి అడిగి తెలుకున్నారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించి హాజరుశాతం పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికా ప్రకారం సిద్ధం చేయాలని సూచించారు. ఆయన వెంట హెఎం కల్పి కాంతారావు, యాకలక్ష్మి, సూజాత, సుధాకర్, పద్మ పాల్గొన్నారు.

గణిత పుస్తకాలల్లో స్వల్ప సవరణ: డీఈవో

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 24: డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరానికి 3, 8వ తరగతి గణిత పుస్తకాల్లో స్వల్ప పొరపాట్లు గుర్తించి సవరణ కోసం స్కూల్ ఎడ్యుకేషన్‌కు పంపించినట్లు డీఈవో రామారావు అన్నారు. శనివారం డీఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణిత విషయ నిపుణులతో స్పెషల్ డ్రైవ్ చేసి వారి పర్యవేక్షణ అనంతరం ఈ సవరణ చేస్తారన్నారు. కార్యక్రమంలో విషయ నిపుణులు ఏకాంబ్రం, రమేశ్, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

దివ్యాంగులకు సేవ చేయడం వరం

దివ్యాంగులకు సేవ చేయడం వరంలాంటిదని డీఈవో రామారావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలోని 18ఏండ్ల లోపు దివ్యాంగ బాల బాలికలకు కావవాల్సిన ఉపకరణాలను గుర్తిస్తారన్నారు. 114 మంది దివ్యాంగుల్లో 29 మంది వినికిడి లోపం, ఒకరికి దృష్టి లోపం, 23 మందికి మస్తిష్కం, పక్షవాతం, 21 మందికి మానసిక లోపం, 36 మంది శారీరక వైకల్యం, 4 బహుళ వైకల్యం కలిగిన వారు ఉన్నారని, వారికి పరికరాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆజాద్ చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ఝాన్సీ, వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. వంట గదులు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లను, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.

శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఇనుగుర్తి, ఆగస్టు 24: తెనుగు దినపత్రిక శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఒద్దిరాజు సుభాష్‌చంద్ర ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రానికి చెందిన సీతారామచంద్రరావు, రాఘవరంగారావు దినపత్రిక స్థాపించి 100 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న రైతువేదికలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ప్రకృతి ఆధారిత జీవన సంస్కృతి నిర్మించాలి

గార్ల, ఆగస్టు 24: ప్రకృతి ఆధారిత జీవన సంస్కృతి నిర్మించాలని విశ్వ సమాజం వ్యవస్థాపకుడు విశ్వ జంపాల అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రకృతిలో మానవుల పాత్ర' అంశంపై సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో వర్తక సంగంలో నేడు వీటిపైన అవగాహన సదస్సు ఉంటుందన్నారు. మురళి, తారక రామారావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్గమధ్యలో ఆగిన బస్సు

ప్రయాణికుల ఆగ్రహం

పెద్దవంగర, ఆగస్టు 24: ఆర్టీసీ బస్సు మార్గం మధ్యలో ఆగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం తొర్రూరు డిపోకు చెందిన టీఎస్ 26 టీ6204 జగద్గిరిగుట్ట ఎక్స్‌ప్రెస్